టీపీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ స్టేట్ జనరల్ సెక్రటరీగా రోహిత్ సాదు

పరకాల, మే 2 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మెడికల్ మరియు హెల్త్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డా రోహిత్ సాధుని నియమిస్తూ టీపీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ స్టేట్ ఛైర్పర్సన్ డా రాజీవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన రోహిత్ సాదు ప్రస్తుతం ఇండియన్ అస్సోసియేషన్ అఫ్ ఫిజియోథెరపీ జిల్లా కన్వీనర్ గా, నేషనల్ హ్యూమన్ రైట్స్(ఎన్జీఒ) స్టేట్ కమిటీ మెంబర్ గా పని చేస్తున్నారు. కాగా పరకాల పట్టణంలో ఫిజియోథెరపీ సేవలు అందిస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ చేస్తున్న సేవలను గుర్తించి హెల్త్ విభాగంలో రాష్ట్ర పదవి ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ని హన్మకొండ లోని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా రోహిత్ కు ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు. నిబద్ధతతో పని చేసి పార్టీ అభివృద్ధికి దోహదం చేయాలనీ సూచించారు. తనకు ఈ అవకాశం రావడానికి సహకరించిన పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, హెల్త్ మినిస్టర్ దామోదర రాజానర్సింహ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ ఇనగాల వెంకటరాంరెడ్డి, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ స్టేట్ ఛైర్పర్సన్ డా రాజీవ్, ఇతర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి , డా రమేష్, డా రాకేష్, డా సాయికుమార్ లు ఉన్నారు.

మక్కల కొనుగోలు కేంద్రాలను పెంచాలంటూ ధర్నా చేసిన బిఆర్ఎస్ నేతలు

నర్సంపేట వుదయం ప్రతినిధి మే 2. నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారిపై (గురిజాల క్రాస్ వద్ద) బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మోటూరు రవి మాట్లాడుతూ గతంలో 42 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతుగా నిలిచినట్లు పేర్కొంటూ వాటిని వెంటనే పునరుద్ధరించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని వారు కోరారు. ప్రస్తుతం పెద్ద ఎత్తున పంట దిగుబడి ఉన్నప్పటికీ తక్కువ కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిఏసిఎస్, ఎఫ్‌పిఒ, ఐకెపి మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల విషయంలో విఫలమైందని, ప్రైవేట్ దళారులకు ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ కడియం కావ్య జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. వరంగల్ ఎంపీ కడియం కావ్య

స్టాల్స్ ని పరిశీలించిన ఎమ్మెల్యే

విద్యుత్ శాఖ శుశి సంక్షేమ శాఖ పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

పరకాల మే 2 (వుదయం ప్రతినిధి) శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని మహాదేవ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గ స్థాయి సమావేశం లో వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య ,జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సహచర మంత్రివర్గ కృషితో రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంశాల వారీగా చేసిన, చేయబోతున్న పనులను విస్తృతంగా ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి ఉపాధి పెంపొందడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వల్ల ప్రజలు మోసపోయారని, వాస్తవాలు తెలుసుకోండి, మాయ మాటలు నమ్మకండి అని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేశామని, రైతు భరోసా, రైతు బీమా ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నమని, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని తెలిపారు. సన్న వడ్లకు 500 రూ బోనస్ చెల్లింపు, సబ్సిడీ విత్తనాలను అందిస్తున్నామన్నారు. దేశంలోనే సన్న బియ్యం పేదలకు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్,చదువుకునే విద్యార్థులకు ఆరోగ్యంగా పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. ఇందిరమ్మ చీరల ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్న అన్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభిస్తామని, పట్టణానికి ఏటీసీ సెంటర్, నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు చేపట్టామన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పరకాల ఇందిర మహిళ డైరీ ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంగన్వాడి చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో అభివృద్ధి దిశగా ముందడుగు

మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

చేనేత కార్మికులకు 'నేతన్న భరోసా'తో ఆర్థికంగా చేయూత

మైనార్టీ మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ స్వయం ఉపాధికి ఊతం

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి మే 2
.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయి కన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, సంబంధిత వార్డుల కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా జిల్లాలో వచ్చిన మార్పులను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా ఈ సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పరిపాలనలో ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వరంగల్, ఖిలా వరంగల్ మండలాల ప్రజలకు రూ. 4,21,48,836 మొత్తాన్ని 421 మంది లబ్ధిదారులకు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. మైనార్టీ మహిళలకు రెండో విడతలో భాగంగా 248 కుట్టు యంత్రాలను పంపిణీ చేశారు.

నేతన్న భరోసా పథకం ద్వారా చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.18,000 చొప్పున (త్రైమాసికంగా రూ.4,500), అనుబంధ కార్మికులకు సంవత్సరానికి రూ.6,000 (త్రైమాసికంగా రూ.1,500) చొప్పున మొదటి విడతగా రూ.78,52,500 మొత్తాన్ని 252 మంది లబ్ధిదారులకు అందజేశారు. అదనంగా 64,339 ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదల ఆకలి తీర్చారని అన్నారు.

అధికారులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మంత్రి చొరవతో జిల్లాలోని ఆలయాల అభివృద్ధికి నిధులు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు 10 అంశాల్లో 5 అంశాలు పూర్తయ్యాయని తెలిపారు. మే 4 నుండి జూన్ 12 వరకు వ్యవసాయం, విద్య, యువజన క్రీడలు, మహిళా, పర్యావరణ రంగాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రతి అంశానికి నోడల్ అధికారులను నియమించి బృందాలుగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు కలిసి స్పష్టమైన మార్పు తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రారంభించారు.

ఇందులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాల ఛాయాచిత్రాలతో పాటు వివిధ శాఖల స్టాల్స్‌ను సందర్శించి మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, డీబీసీడీఓ పుష్పలత, డీడబ్ల్యూఓ రాజమణి, జియో ఇండస్ట్రియల్ నరసింహమూర్తి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, వరంగల్, ఖిలా వరంగల్ తహసీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, చింతాకుల అనిల్ కుమార్, కావేటి కవిత, పోశాల పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమా, పల్లం పద్మ, దిడి కుమారస్వామి, వస్కుల బాబు, మరుపల్ల రవి, ముష్కమల్ల అరుణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి కొండ సురేఖ

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి మే 2.వరంగల్ జిల్లా ఎనుమాముల మార్కెట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి అధ్యక్షత వహించారు. వరంగల్ తూర్పు మరియు వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన దివ్యాంగులకు ఈ ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగులు తమ పరిమితులను అధిగమించి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. గతంలో చదువుకున్న వారికి మాత్రమే వాహనాలు అందించేవారని, ప్రస్తుతం అర్హులైన అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం దివ్యాంగులకు సంపూర్ణ భరోసా కల్పిస్తోందని, వారు ఎక్కడా నిరుత్సాహపడవద్దని సూచించారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లను కూడా అందజేస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఉపకరణాలు పొందిన లబ్ధిదారులను అభినందిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా ఉపకరణాలు పొందని వారు ఆన్లైన్ ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.తెలంగాణ దివ్యాంగుల సహకార సంఘం చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, దివ్యాంగుల కోసం ఇంత విస్తృత స్థాయిలో ఉపకరణాల పంపిణీ ఇదే తొలిసారి జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు, విద్య, గృహాలు వంటి రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తోందని తెలిపారు. వివాహ ప్రోత్సాహకాలు, బాల భరోసా వంటి పథకాలు దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇంకా పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 26 రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు, 7 బ్యాటరీ ఆధారిత వీల్‌చైర్లు, 2 ల్యాప్‌టాప్‌లు (డిగ్రీ విద్యార్థులకు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి, సంక్షేమ శాఖ సిబ్బంది, సిడిపీవోలు, దివ్యాంగుల కమిటీ సభ్యులు, సంఘాల నాయకులు మరియు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

రైతన్నలకు శుభవార్త...

కొత్త విధానానికి స్వస్తి.
పాత విధానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు.
ఏఎంసీ చైర్మన్ పరకాల. పరకాల మే 2 (వుదయం ప్రతినిధి):

రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సిస్టంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆన్లైన్ ట్రక్ షీట్, జీపిఎస్ విధానాల తో రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని, రాష్ట్రంలోని ఏమ్మెల్యేలు రాష్ట్రం లోని మార్కెట్ కమిటీ చైర్మన్ లు ప్రభుత్వం దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రైతులు పడుతున్న ఇబ్బందుని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇబ్బంది కలగకుండా ఈ కొత్త విధానాన్ని రద్దు చేసి రైతుల విక్రయానికి అనువైన మాన్యువల్ ట్రక్ షీట్ రూపొందించనైనది. జీపిఎస్ ను పూర్తిగా రద్దు చేయడమైనది. ఇకనుండి రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగదు. రైతులను ఇబ్బంది పెడుతున్న కొత్త విధానానికి స్వస్తి పలికి పాత విధానాన్ని ప్రవేశపెట్టి రైతుల సమస్య పరిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ బాధ్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీ

నల్లబెల్లి, మే02(వుదయం);ఎండల తీవ్రత దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ, లబ్ధిదారులకు పోషకాహారం అందేలా అధికారులు చర్యలు చేపట్టారు. నల్లబెల్లి మండలం నందిగామ2 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ భూక్య భాస్కర్ పాల్గొని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహార సామాగ్రిని పంపిణీ చేశారు.ప్రభుత్వం మే 1 నుంచి నెల రోజుల పాటు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో, చిన్నారుల ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండేందుకు ముందస్తుగా ఈ పంపిణీ చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాలు, గుడ్లు, నూనె, పప్పులు, బియ్యం బాలామృతం ప్యాకెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. వేసవి తీవ్రత దృష్ట్యా తల్లులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రభుత్వం అందిస్తున్న ఈ పోషకాహారాన్ని సక్రమంగా వినియోగించుకుని చిన్నారులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త గుగులోతు సుజాత పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భూక్య కళమ్మ లబ్ధిదారులు, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

పేదవాడి సొంతింటి కల సాకారం

నారక్కపేటలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

నల్లబెల్లి, మే 2(వుదయం): పేదల సొంతింటి కల నిజం కావడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా నర్సంపేట శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డి మార్గనిర్దేశంలో, నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు శనివారం ప్రారంభమైంది. నారక్కపేట గ్రామానికి చెందిన ఆడిచర్ల మౌనికశ్రీనివాస్ దంపతులకు ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ గృహ ప్రవేశ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. నిరుపేద కుటుంబానికి గూడు లభించడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్, జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో వైనాల అశోక్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఇఫ్తార్ శేఖర్ గౌడ్, జెట్టి రామ్మూర్తి మండల కార్యదర్శి, కుంచాల రాజు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు. శ్రీపతి సుమన్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, పోగుల కుమారస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్, వద్దూరి రమేష్ మాజీ ఉపసర్పంచ్. సిద్ధ సంతోష్, సర్వేశం, దండెం రవీందర్, చిందం కుమారస్వామి, మామిడి కృష్ణ, తిప్పని లింగమూర్తి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్న ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కోట రాజబాబు
మహాదేవపూర్ మే 02 (వుదయం ప్రతినిధి)

ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని గ్రంథాలయ సంస్థ భూపాలపల్లి జిల్లా చైర్మన్ కోట రాజబాబు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి కోరారు. శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ కార్యాలయ సిసి రాజబాబు, సర్పంచ్ హసీనా బానో, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, నాయకులు ఆకుతోట సుధాకర్, వామన్ రావు, తో పాటు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో మొక్కజొన్న రైతుల ఆగ్రహం

నల్లబెల్లి, మే 2(వుదయం)
నల్లబెల్లి మండల కేంద్రంలోని మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రంలో ట్రక్ షీట్ల పంపిణీపై వివాదం చెలరేగింది. మొక్కజొన్న బస్తాలను గోదాములకు తరలించేందుకు అవసరమైన ట్రక్ షీట్లు అందజేయడంలో జాప్యం జరుగుతోందని ఆగ్రహిస్తూ రైతులు శనివారం రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించారు. దీంతో మెయిన్ రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.రైతుల కథనం ప్రకారం. 15 రోజుల క్రితమే మొక్కజొన్నలో తేమ శాతం సరిచూసి, బస్తాల్లో నింపి కేంద్రానికి తీసుకువచ్చారు. అయితే, అక్కడి నుంచి గోదాములకు రవాణా చేసేందుకు అవసరమైన 'ట్రక్ షీట్లు' ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపించారు. మండుతున్న ఎండలో బస్తాలు కేంద్రంలోనే పేరుకుపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని, పీఏసీఎస్ సిబ్బంది ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రక్ షీట్ల కేటాయింపులో కొందరు సిబ్బంది లంచాలు డిమాండ్ చేస్తున్నారని రైతులు బాహాటంగానే ఆరో చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో సహనం కోల్పోయిన రైతులు కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ ఆందోళనతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.రాస్తారోకో సమాచారం తెలుసుకున్న ఎస్సై సాయి ప్రసన్నకుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అనంతరం సహకార సంఘం ప్రతినిధి వైనాల మొగిలి రైతులతో చర్చలు జరిపారు. తక్షణమే ట్రక్ షీట్లు అందజేసి, నిలిచిపోయిన బస్తాలను గోదాములకు తరలిస్తామని, మిగతా రైతులకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా షీట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో రైతులు తమ నిరసనను విరమించారు.

విద్యార్థులు నాయకులుగా ఎదగాలి కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం

హసన్ పర్తి మే02(వుదయం ప్రతినిధి): కాకతీయ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ బోర్డ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల సహకారంతో నిర్వహించిన "కేయూ యువజన క్రీడోత్సవాలు - 2026" బహుమతుల ప్రధాన కార్యక్రమం శనివారం కేయూ సెనేట్ హాల్ లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని, ఇవి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, సమన్వయాన్ని నేర్చుకోవాలని ఆయన సూచించారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ ఇస్తారి మామిడాల కార్యక్రమ నివేదికను అందజేశారు. ఈ క్రీడోత్సవాల్లో 28 క్రికెట్ జట్లు, 21 వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి. అదనంగా ఖో ఖో, 400 మీటర్ల పరుగు, 800 మీటర్ల పరుగు పోటీల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వెంకయ్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. పీ. భాస్కర్ విశిష్ట అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు విజయాలకు పునాది వేస్తాయని అన్నారు. విజేతలు వీరే. ఈ పోటీల్లో ముఖ్యంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం విశేష విజయాలు సాధించింది. క్రికెట్ విభాగంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు మొదటి బహుమతి గెలుచుకోగా, ఎం.బీ.ఏ జట్టు రెండవ బహుమతి సాధించింది. వ్యక్తిగత ప్రతిభలో అజిత్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) 9 వికెట్లు, సందీప్ (ఎం.బీ. ఏ) 8 వికెట్లు తీశారు. మహేందర్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) 98 పరుగులు, నితిన్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) 72 పరుగులు సాధించి తమ జట్ల విజయానికి తోడ్పడ్డారు. వాలీబాల్ (మెన్) విభాగంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు విజేతగా నిలిచింది, ఏం.సీ.జే జట్టు రన్నరప్‌గా నిలిచింది. వాలీబాల్ (విమెన్) విభాగంలో కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు మొదటి బహుమతి గెలుచుకోగా, ఆర్ట్స్ కాలేజీ సుబేదారి జట్టు రెండవ బహుమతి సాధించింది. ఖోఖో (విమెన్) పోటీల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు విజేతగా నిలిచింది. అథ్లెటిక్స్ విభాగంలో 800 మీటర్ల పరుగు పోటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఆధిపత్యం చూపారు. మొహమ్మద్ హబీబుద్దీన్ మొదటి బహుమతి, జయరామ్ రెండవ బహుమతి, ప్రవీణ్ మూడవ బహుమతి సాధించగా, పొలిటికల్ సైన్స్ విభాగానికి చెందిన నరేష్ నాలుగవ స్థానంలో నిలిచాడు. 400 మీటర్ల మహిళల పరుగు పోటీలో లావణ్య, విజయలక్ష్మి, స్వప్న (అందరూ ఫిజికల్ ఎడ్యుకేషన్) వరుసగా మొదటి, రెండవ, మూడవ బహుమతులు గెలుచుకున్నారు. ఈ విజయాలు విద్యార్థుల క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, మరియు పట్టుదలను ప్రతిబింబిస్తూ, యూనివర్సిటీ క్రీడా చరిత్రలో ఒక గర్వకారణంగా నిలిచాయి. మొత్తం మీద, ఈ క్రీడోత్సవం విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చి, వారిని మరింత ప్రోత్సహించే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ రాధిక, ఆర్ట్స్ కాలేజీ పీ.ఈ.టి ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.